


**అమరవీరుల త్యాగాలు స్మరించుకుందాం**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 13 సెప్టెంబరు, 2024 | పేజీలు : 5


*17న పండుగ వాతావరణంలో*

## ప్రజాపాలన దినోత్సవం

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు ఈ నెల 17న ప్రజాపాలన దినోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం అయన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 17 వ తేదీన జిల్లా కేంద్రం మొదలుకొని, గ్రామపంచాయతీ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు,గ్రామపంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో 17వ తేదీ ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, పోలీసు గౌరవ వందనంతో పాటు, జిల్లా ప్రజలను ఉద్దేశించి సందేశం ఇస్తారని ,ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణలోప నివారణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే




**ప్రజాపక్షం/గుండాల** : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని పలు గ్రామాలలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే. జెండగే పర్యటించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, మందుల స్టాక్‌ను పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఉన్న ప్రతి చోట ప్రత్యేకంగా జ్వరాల సర్వేను చేపట్టాలని, వ్యాధుల నివారణకు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్ర స్థాయిలో అవగాహన చర్యలు చేపట్టాలని డాక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి పదవ తరగతి ఫిజికల్ సబ్జెక్ట్ సంబంధించిన డిజిటల్ క్లాస్‌ను పరిశీలించి, 8వ తరగతి విద్యార్థులను సబ్జెక్టులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపును పరిశీలించి వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పోషణలోప నివారణపై తల్లితండ్రులకు అవగాహన కలిగించాలని సూచించారు. మెను ప్రకారం ఆహారం అందించాలని, తరుచూ మెడికల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం కొమ్మాయిపల్లి సబ్ సెంటర్‌ను సందర్శించి వైద్యసేవల పట్ల డాక్టర్ హైమావతిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను తెలుసుకొని అంగన్‌వాడీ చిన్నారులతో మాట్లాడి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జలజకుమారి, ఆరోగ్య కేంద్రం డాక్టర్ యూనస్, ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యాక్‌పాషాబేగం, అంగన్‌వాడీ టీచర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో అడ్మిషన్లు ప్రారంభం

**ప్రజాపక్షం/యాదాద్రి** : యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలలో కలిగి ఉన్న సీట్లను తాజా మరియు ఇప్పటి వరకు సీట్లను కేటాయించబడని అభ్యర్థుల కొరకు అడ్మిషన్స్ ప్రారంభించబడినవి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్ http:// iti.telangana.gov.in ద్వారా 05/09/2024 నుండి 20/ 09/2024 వరకు దరఖాస్తు చేసుకోగలరు. ఇప్పటికే ఫేజ్ 1,2, మరియు 3లలో నమోదు చేసుకున్న వారు మళ్ళీ నమోదు చేయాల్సిన అవసరం లేదు. నమోదు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా అప్లికేషన్ ప్రింటెడ్ కాపీతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో బౌతికంగా ఆసక్తి కలవారు ఐటిఐకి వాక్ ఇన్ అడ్మిషన్స్‌కు హాజరు కావాలి. ఈ వాక్ ఇన్ అడ్మిషన్స్ అన్ని ప్రభుత్వ/ప్రైవేట్ ఐటిఐలలో తేదీ 11/09/2024 నుండి 20/09/2024 వరకు ప్రతి రోజు ఉదయం 11:00 గంటలకు ప్రారంభించబడును. ఇతర వివరాల గురిం చి ప్రిన్సిపాల్ బి.హరిక్రిష్ణ ఫోన్ నెంబర్ : 98668 43920ని సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించగలరు.

## సెలవు దినాలలో సైతం పనిచేయాలి

### అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్



**ప్రజాపక్షం/నల్లగొండ** : కస్టం మిల్లింగ్ రైస్ లక్ష్యాన్ని సాధించేందుకు సెలవు దినాలలో సైతం పనిచేయాలని అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులను కోరారు. గురువారం అయన తన చాంబర్లో 2023/24 కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) పై రైస్ మిల్లర్లు ,పౌరసరఫరాలు, ఎఫ్ సి ఐ అధికారులతో సమీక్షించారు. 2023 24 ఖరీఫ్,రబికి సంబంధించిన సీఎంఆర్‌ను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు వరకు గడువు విధించిందని, అయితే గడువు చేరుకునేందుకు 18 రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఈ వారం, వచ్చేవారం సెలవులు ఉన్నందున సెలవు రోజుల్లో సైతం మిల్లర్లు, సిబ్బంది పనిచేసి సిఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలని కోరారు. ముఖ్యంగా 2023 ఖరీఫ్ సి ఎం ఆర్ ఏ ఒక్క రేక్ పెండింగ్ లో లేకుండా ఈ నెల 25 నాటికి పూర్తి చేయాలని, రబి సీఎంఆర్ ను 30వ తేదీలోగా చెల్లించాలని కోరారు. ఇందుకు పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది, మిల్లర్లు సమన్వయం చేసుకొని సీఎంఆర్ చెల్లింపును పూర్తిచేసేలా చూడాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది సి ఎం ఆర్ సాధనలో నిరంతరం రైస్ మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,ఎఫ్ సి ఐ మేనేజర్ రఘుపతి, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షులు హనుమంతు, కార్యదర్శులు, రైస్ మిల్లర్లు ,ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేరు గొప్ప, ఊరు దిబ్బగా మారిన గోపాల్ పూర్

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** పేరు గొప్ప, ఊరు దిబ్బ అనే చందంగా మారిందని ఆ ఊరి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ ఊరికి ఉన్న రోడ్డు సర్వనాశనం అయ్యి ప్రయణమే నరకం అనే విధంగా రోడ్డు పరిస్థితి మారిందని, ఊర్లోకి వచ్చే బస్సులు సైతం రాకుండా గోరమైన స్థితి దాపురించిందని తుర్కపల్లి మండలం గోపాల్ పూర్ గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. గోపాల్ పూర్ నుండి నాగాయపల్లి, మాదాపూర్, కర్కపట్లకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు గురువుతున్నామని వాపోతున్నారు. రోడ్డు సరిగ్గాలేక గ్రామానికి వచ్చే బస్సులు కూడా రావడం లేదని, దీనివల్ల గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్వంతంగా రోడ్డు మరమ్మతులు చేపట్టి రోడ్డును బాగు చేసుకున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు, నాయకులు ఈ సమస్యను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా గోపాల్ పూర్ గ్రామాన్ని పట్టించుకోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# భక్తి శ్రద్ధలతో గణనాధుడికి పూజలు

**ప్రజాపక్షం/చింతలపాలెం** : మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు గల శ్రీ హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి వేడుకలు గురువారం ఐదవరోజు కొనసాగాయి. వినాయక మండపం వద్ద వినాయకుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించినంతరం లడ్డూ వేలం పాటను నిర్వహించారు.లడ్డూ వేలం పాటను పదివేల పదహారు రూపాయలకు ఉస్తేల శ్రీనివాసరెడ్డి దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గోనె కుమార్,కొండల్,నందిరెడ్డి వీరారెడి,నెమ్మోజు జనార్ధన్, వీరాచారి, పరిపూర్ణచారి, మల్లోజు జగదీష్,అంబటి రాజశేఖర్‌రెడ్డి,గోనె చిన్నఅంకయ్య,ఉస్తేల చెన్నారెడ్డి, సంజీవరెడ్డి, ఇంద్రారెడ్డి, పాల్గొన్నారు.ఘనంగా వినాయక నిమజ్జనోత్సవాలు

**ప్రజాపక్షం/కోదాడః** పట్టణంలో ఎన్ఆర్ఎస్ కళాశాల ఆధ్వర్యంలో కాలేజీ క్యాంపస్‌లలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. గత ఆరు రోజులుగా విద్యార్ధిని,విద్యార్ధులు వైభవంగా పూజలు నిర్వహించారు.గురువారం కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు విగ్రహాలను మట్టపల్లిలో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పట్టణంలో గణేష్ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేవతల వేషధారణలో శోభాయాత్రలో పలు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మనోహార్‌రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాలరావు,వైస్ ప్రిన్సిపల్ జి.వి, అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/చండూరు:** గణేష్ నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున చండూరులోని అయ్యప్ప నగర్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్ ,పెండెం శంకర్ దంపతులు గణనాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ , నల్పరాజు సతీష్ కుమార్ , భీమనపల్లి శేఖర్ , బుచ్చాల ప్రవీణ్ , బోయపల్లి హనుమంతు , సరికొండ వెంకన్న, కారింగు ఆంజనేయులు ,కోమగూర అనిల్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి** : మండల వ్యాప్తంగా ప్రతిష్ఠించిన గణ నాధులకు ప్రజలు భక్తి శ్రద్దలతో పూజలు చేస్తున్నారు. పట్టణ కేంద్రంలోని వినాయక నగర్ రెండో వీధిలో ఏర్పాటు చేసిన గణ నాధునికి ఎచ్చ శ్రీరాములు లక్ష్మి దంపతులు, పోలోజు అంజాచారి ధనమ్మ దంపతులు, పోలోజు భీష్మాచారి అంజలి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటి సభ్యులు మామిళ్ళ లక్ష్మి నారాయణ, అశోక్‌రెడ్డి, నీల ప్రవీణ్‌కుమార్, తోటపల్లి వెంకటయ్య, ఆంజనేయులు, మోహన్‌రెడ్డి, శేఖర్, శంకర్, నగేష్, శ్రీను, యాదయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చివ్వెంల:** భక్తిమార్గంతోనే మానసిక



ప్రశాంత లభిస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త దేవరం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుంజలూరు గ్రామంలో వినాయక విగ్రహం వద్ద ఆయన మాతృమూర్తి సావిత్రమ్మ జ్ఞాపకార్ధం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరం పెద్ద వెంకట్ రెడ్డి, విగ్రహదాత, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తోట శైలజనర్సయ్య, వడ్డె శ్యాంసుందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు వీరబోయిన వీరయ్య యాదవ్, పెద్ది అంజయ్య పాల్గొన్నారు.

## మరణాలకు కారణమవుతున్న ట్రాన్స్‌ఫార్మర్లు

**ప్రజాపక్షం/చిట్యాల:** భద్రతలేని ట్రాన్స్‌ఫార్మర్ల కారణంగా మనుషుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. మనుషులు తిరిగాడు ప్రాంతాలలో, ముఖ్య కూడలులలో రక్షణలేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మండలంలోని పలు గ్రామాలలో ప్రాణాంతకంగా మారాయి. అనేక ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర రక్షణ కవచం లేని కారణంగా తరచుగా ప్రమాదాలు జరిగుతున్నాయి. మం డలంలోని పేరేపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెలేని కారణంగా వాటర్ ప్లాంట్ ఆధారం చేసుకుని జీవిస్తున్న పోలోజు వెంకటాచారి గత బుధవారం రో జున కరెంట్ షాక్‌తో మృత్యువుపాలయ్యారు. అలాగే పలు గ్రామాలలో ఇలాంటి ట్రాన్స్‌ఫార్మర్ లు అనేకమున్నాయి. వాటికి వెంటనే రక్షణ క ల్పించాల్సిన బాధ్యత విద్యుత్ అధికారులపై ఉంది.



## సీతారాం ఏచూరి మృతి పట్ల పలువురు సంతాపం



**ప్రజాపక్షం/నల్లగొండ** : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సంతాపాన్ని ప్రకటించారు. మార్సిస్టు మేధావిగా విద్యార్థి యువజన కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి దేశంలో అనేక సమస్యలపై అనర్గళంగా మాట్లాడే కామ్రేడ్ ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర నష్టమన్నారు. ఆయన మృతికి సిపిఐ జిల్లా సమితి సంతాపం ప్రకటించారు.

**ఏచూరి మరణం పట్ల గుత్తా సంతాపం**

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణంపట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజ్యసభ ఎంపిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఆర్థికవేత్తగా, సామాజిక కార్యకర్తగా ఆయన ఎంతో సేవ చేశారని ఆయన అన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదన్నారు. సీతారాం ఏచూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

**ప్రజాపక్షం/మోటకొండూర్:** సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని ఏచూరి మృతికి సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున విప్లవ జోహార్లు తెలియజేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు, చిన్న బత్తిని రోమన్, భోగ రమేష్ ,కోమ్మగాని దశరథ, కొల్లూరు సుధాకర్, బైరపాక సర్వయ్య, దుంప సుదర్శన్, చీరాల ఉపేందర్, వడ్డెబోయిన మహేందర్, వంగపల్లి సాయిలు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** సిపిఎం అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామిక శక్తులకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సీతారాం ఏచూరీ సంతాపసభను నిర్వహించారు. ఈ సంతాప సభలో జిల్లా నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి అయిలయ్య, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల మిర్యాలగూడ సీఈపెం కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి బాల్యం నుంచే కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగారన్నారు. ఈ కార్యక్రమంలో జగదీశ్చంద్ర, సత్యనారాయణరావు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, మంగారెడ్డి, పరుశురాములు, శశిధర్‌రెడ్డి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం బాధాకరం అని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రూరల్ ఎస్ఐ విఆర్‌కు ఎటాచ్

ప్రజాపక్షం/ **మిర్యాలగూడ:** మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.నరేష్‌ను వీఆర్‌కు ఎటాచ్ చేస్తూ గురువారం జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై అనేక అవినీతి, అక్రమాల ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టిన పోలీసు ఉన్నతాధికారులు ఆరోపణలు రుజువు కావడంతో ఎస్ఐ కె.నరేష్‌ను వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ బీటినాయక్‌ను చింతపల్లికి బదిలీ చేశారు. త్వరలో మిర్యాలగూడ రూరల్ స్టేషన్‌కు కొత్త ఎస్ఐ రానున్నారు.

## నూతన ఎస్ఐగా నారాయణరెడ్డి

**ప్రజాపక్షం/గుర్రంపోడు:** మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వేమిరెడ్డి నారాయణరెడ్డిని గురువారం టి ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పోలే చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నిరసన శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేపాక సైదులు, మండల ఎంఆర్‌పిఎస్ సినియర్ నాయకులు తరి వెంకటయ్యలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## కోళ్ల ఫాంను తొలగించాలి

**ప్రజాపక్షం/దేవరకొండ** : దేవరకొండ ఆదర్శ పాఠశాల పక్కనే ఉన్న కోళ్ల ఫాంను తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి గురువారం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ దేవరకొండ ఆదర్శ పాఠశాలలో సుమారుగా 540 మంది విద్యార్థులు చదువుతున్నారని పాఠశాల పక్కనే కోళ్ల ఫాం ఉండడంతో దుర్వాసనతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంతోష్, అర్జున్, మైథిలి, శివాని, భాగ్య, పల్లవి, శ్రావణి, శివాని, శిరీష, సంగీత, వెన్నెల, శ్రావణి,శ్రీవాణి, మేఘన, మౌనిక, అనూష తదితరులు పాల్గొన్నారు.

## వేగ నియంత్రణ సూచికల ఏర్పాటు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** రోడ్డు ప్రమాదాలను నివారించడం కొరకు గురువారం స్థానిక ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పెండ్లీపాకుల ఎక్స్ రోడ్డు, చిన్నఅడిశర్లపల్లి మూల మలుపు వద్ద, పోలీస్ స్టేషన్ ముందు వేగ నియంత్రణ రేడియం సూచికలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటించినట్లయితే ప్రమాదాల భారీ నుండి ప్రాణాలను రక్షించుకోవచ్చని అన్నారు.

## వ్యవసాయ సహాయ సంచాలకుల అధికారిగా రవి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకుల అధికారిగా ఆర్.రవి గురువారం వ్యవసాయ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.గతంలో కొల్లాపూర్ డివిజన్‌లో ఎనిమిది సంవత్సరాలు పనిచేసి బదిలీపై హుజూర్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాకుల అధికారిగా బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## పౌష్టికాహారం అందించాలి

**ప్రజాపక్షం/చండూరు:** అంగన్వాడీ కేంద్రాలలో గర్బినీలకు, బాలింతలకు, చిన్నారులకు నాన్యమైన ,పౌష్టికరమైన ఆహారంను అందించాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత అన్నారు. గురువారం మండల పరిధిలోని పడమటితాళ్ల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమం సుజాత పాల్గొని మాట్లాడారు గర్బిణీలు ,బాలింతలు అంగన్వాడీలలో అందించే పాలు, గుడ్ల లాంటి పోషకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం లక్ష్మి , అంగన్వాడీ టీచర్లు సునీత, మౌనిక, ఆయా నర్సమ్మ, ఆశావర్కర్ భవాని తదితరులు పాల్గొన్నారు.





## రికార్డు స్థాయిలో ధర పలికిన గణేషుడి లడ్డూ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌: మున్సిపాటి పరిధిలోని 3వ వార్డు గణేష్‌నగర్‌లో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో రికార్డు స్థాయిలో రూ.1,18,000 లు పట్టణానికి చెందిన బాలాజీ స్వీట్స్ నిర్వాహకులు పాలెపు నాగరాజుశిల్పా దంపతులు దక్కించుకున్నారు. మున్సిపాలిటి పరిధిలో రికార్డు స్థాయిలో వేలంలో పాల్గొని లడ్డూ దక్కించుకున్న నాగరాజుశిల్పా దంపతులను పలువురు భక్తులు అభినందించారు.

## మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/నూతనకల్:** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, దేవిరెడ్డి చంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వెంకట రెడ్డి, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో కూడిన విద్య అంగన్‌వాడీల్లో

ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌: 35 సంవత్సరాల పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య అంగన్‌వాడి సెంటర్లో అందిస్తున్నామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ అన్నారు రాష్ట్రీయ ఏడవ పోషణ మాస ఉత్సవంలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గురువారం మున్సిపాలిటి పరిధిలోని 9వ అంగన్‌వాడి సెంటర్లో పోషణమాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె ఫ్రీ స్కూల్ కార్యక్రమం గురించి వివరించారు.బాలింతలకు,అమ్మాయిలకు రక్తహీనత తీసుకోవాల్సినఆహార పదార్థాల గురించి తగు సూచనల గురించి ఏఎన్ఎం లలిత సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు కుమారి,ఆశా కార్యకర్త పద్మ, సంధ్య,గర్భిణీలు పాల్గొన్నారు.

## దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**ప్రజాపక్షం/చింతపల్లి:** ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని, దైవచింతనలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని చింతపల్లి మండల భారత రాష్ట్ర సమితి పార్టీ మండల సహాయ కార్యదర్శి దండేటికర్ విజయ్‌ప్రసాద్ అన్నారు. వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడికి ప్రసాద్ మాధురి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ గణనాథుడి యొక్క కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండి సమృద్ధిగా పంటలు పండలాని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన వినాయకుడి శోభాయాత్రలో కోలాటలు ఆటపాటలు గ్రామస్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండేటికర్ లలితాబాయ్ మోహన్, నర్సింగ్, లక్ష్మయ్య, బాలయ్య, సత్తయ్య, ఏర్పుల జంగయ్య, ఆరెకంటి మురళి, జగన్ పాల్గొన్నారు.

# న్యూ జూపిటర్ 113 సిసి మోటార్ వాహనం ప్రారంభం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆర్‌వి టివిఎస్ షోరూమ్‌లో అతి తక్కువ ధరలో గొప్ప మైలేజీతో, సరికొత్త ఫీచర్స్‌తో అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షోరూం జనరల్ మేనేజర్ మాకమల్ల శివకుమార్ కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ఆర్‌వి టివిఎస్ మొదటి వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ ఇంచార్జీ ఆర్‌టిఓ ఐ.లావణ్య ముఖ్య అతిథిగా హాజరై టివిఎస్ న్యూ జుపిటర్ 113సిసి మోటారు వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం జనరల్ మేనేజర్ మాకమల్ల శివకుమార్ మాట్లాడుతూ షోరూమ్ లో అతి తక్కువ ధరలో గొప్ప మైలేజీతో, సరికొత్త ఫీచర్స్ తో జిల్లా ప్రజలకు వాహనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ




తేదీ వరకు కొనుగోలు చేసే ప్రతి వాహనంపై 14, 999 రూపాయల విలువచేసే స్మార్ట్ టీవీ ని ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ఎండి పి. చైతన్య రెడ్డి, నెట్వర్క్ మేనేజర్ యాదగిరి సర్వీస్ మేనేజర్ ఇంద్రసేన, టీవీఎస్ కంపెనీ ప్రాతినిధులు విశాల్ విక్రమ్ సింగ్, సునీల్, టీవీ ఎస్ సి ఎస్ ఆర్ ఎం మురళీకృష్ణ, ఎఎం రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆడపిల్లలకు సాయం అందించాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పేద తల్లిదండ్రుల కూతుళ్లకు సంబంధాల విషయములో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మ్యారేజ్ బ్యూరోలు పరిష్కారం చూపించడం అభినందనీయమని నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి , మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆల్ మెమోరియల్ అల్సున్నతి నికా సొసైటీ అధ్యక్షులు ఎస్‌కె హాజీ అధ్యక్షతన అన్ని కులాల పెళ్లిళ్ల మ్యారేజ్ బ్యూరోల జిల్లా సమావేశము జరిగింది. ఈ సమావేశంలో నల్లగొండ డిఎస్పి, మున్సిపల్ కమిషనర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ సమావేశాన్ని నిర్వహించడం శుభప్రదమని పేద తల్లిదండ్రుల కూతుళ్లకు సంబంధాల విషయములో ఎలాంటి ఇబ్బందులు లేకుండా మ్యారేజ్ బ్యూరోలు పరిష్కారం చూపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా కార్యదర్శి జానీ పాషా, మేవా నేషనల్ కౌన్సిల్ సభ్యులు చాంద్ పాషా, ఏకే ఖాన్ , ఎండి గాఫూర్, గోలి భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌ఆర్‌ఎస్‌పి కాల్వల ద్వారా సాగునీరు అందించాలి



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండలంలోని వెలిశాల ఎస్‌ఆర్‌ఎస్‌పి కాల్వల ద్వారా పంట పొలాలకు సాగు నీరు అందించాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వెలిశాల గ్రామసమీపంలోని కాల్వ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వల ద్వారా నీరు రాకపోవడంతో వేల ఎకరాల భూములు బీడుగా మారాయని అన్నారు. ప్రభుత్వం సకాలంలో కాల్వల ద్వారా నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, మూల సత్తయ్య, మిరియాల యాదయ్య, పడమట్టింటి నగేష్, శ్రీను, సోమయ్య, నిర్మల, యాకయ్య పాల్గొన్నారు.

## పోరాట యోధుల ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం/నూతనకల్:** తెలంగాణ సాయుధ పోరాట యోధుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారోత్సవాల సభకు ముఖ్యఅతిథిగా హాజరై అమరవీరుల స్మారక స్తుపాలకు నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, బొజ్జ శ్రీనివాస్, తోట్ల లింగయ్య, కూసు సైదులు, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, బాణాల వెంకట్ రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఎల్ఐసిలో ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఎల్ఐసి ఉద్యోగుల హుజూర్‌నగర్,కోదాడ బ్రాంచ్‌ల కమిటీని సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గుణశేఖర్,డిఎస్ రఘుల ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వి.విజయశంకర్,ప్రధాన కార్యదర్శిగా బి.కన్నయ్య, మహిళా కమిటీ కార్యదర్శిగా సువర్ణరాణి,ఉపాధ్యక్షులుగా ఉపేందర్‌రావు, కోశాధికారిగా శ్రీనివాస్,డివిజన్ కమిటీ సభ్యులుగా ప్రసాద్‌బాబులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గుణశేఖర్,రఘులు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు బాలస్వామి,విజయశంకర్,కన్నయ్య పాల్గొన్నారు.



## వామపక్ష ధ్రువతార ఏచూరి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సమకాలీన రాజకీయాలలో వామపక్షంలో ధ్రువతార లాంటి నాయకులు సీతారాం ఏచూరి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో సీతారాం ఏచూరి మృతికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా, వామపక్ష నాయకుడిగా సీతారాం ఏచూరి దేశ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు,సిపిఐ కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి,పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,నంద్యాల రామిరెడ్డి,కొండా కోటయ్య, జక్కుల రమేష్, జక్కుల రమణ పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండి సుఖసంతోషాలతో ఉండాలని 32వ వార్డు కౌన్సిలర్ జహీర్,31వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిలదిలీప్ రెడ్డిలు అన్నారు. గురువారం 31వ వార్డులో బ్రహ్మణ కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాతలు బోగ హరీష్‌సుమలతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరకాల ఓంకార్, పవన్ చారి, చంద్రశేఖర్, సూర్య, ప్రకాష్, భిక్షం నాయక్, బ్రహ్మండ్లపల్లి సంతోష్, వెంకట్రావు, అహ్మద్ పాషా, వెంకన్న, విష్ణు, అదిల్, భార్గవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా పోరాటాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 13 నుండి 17 వరకు విద్రోహదినంగా జిల్లా వ్యాప్తంగా జరపాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం ప్రభు, భూస్వాములు, జాగీర్ దారులు, దేశ్‌ముఖ్ల ద్వారా నిరంకుశ పాలనను కొనసాగుతున్న సమయంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, నరసింహరావు, పెద్దింటి అశోక్ రెడ్డి, బండి రవి, సామా నర్సిరెడ్డి, బాణాల వినోద్ రెడ్డి, మండడి శ్రీధర్, వీరబోయిన లింగయ్య, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గణనాథుని కృపతో రాష్ట్రంలోని ప్రజలందరు సంతోషంగా ఉండాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మి ఆకాంక్షించారు. పట్టణంలోని ప్రభుత్వ వికలాంగుల బాలుర వసతి గృహంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో వైభవోతంగా నిర్వహిస్తున్నటువంటి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం గునుగుంట్ల రమేష్ గౌడ్ హేమ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్, 41వ వార్డ్ కౌన్సిలర్ వేణుగోపాల్ కవిత దంపతులు హాజరై ఘనంగా గణనాథుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకట్ రెడ్డి, బుర్ర నాగయ్య, దైదా శంకర్, సురేష్, చింతకాయల నరసింహ, మచ్చ గిరి, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.





## నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో శ్రీ మార్కండేశ్వర దేవాలయ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సురేపల్లి కుచేలు, ఉపాధ్యక్షులుగా చెరిపల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, ప్రధాన కార్యదర్శిగా గుర్రం వెంకటేశం, కోశాధికారిగా ఎలె నరసింహ, సహాయ కార్యదర్శిగా చిలుకూరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి లుగా మాకం శ్రీనివాస్, కర్నాటి నవీన్‌లు కార్యవర్గ సభ్యులుగా మాకం యాదగిరి, పున్న విజయ్, గంజి రాములు, దోర్నాల అంజయ్య, మాకం రామకృష్ణ, సురేపల్లి రాములు, సురేపల్లి జవహర్, సింగం భాస్క ర్‌లు ఎన్నికయ్యారు.



## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన కంబాలపల్లి లక్ష్మయ్య అనారో గ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న వెల్లంకి మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తన తండ్రి ఎడ్ల సుదర్శన్‌రెడ్డి ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో నాయకులు పున్నా వెంకటేశం, మురళీధర్, చల్లమల్ల రాజేందర్‌రెడ్డి, మురళీ, మాధవరెడ్డి, ఎడ్ల కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గుని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం

**ప్రజాపక్షం/మోటకొండూర్:** సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధి కారి డాక్టర్ యశోద అన్నారు. ఆమె గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల ఇండికేటర్లను మెరుగు పర్చాలని ఆదేశించారు. అనంతరం ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, ల్యాబ్, ఫార్మసీ సేవలు స్టాక్ వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణి, డాక్టర్ విజయ్, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** కాంట్రాక్టు, అవుట్‌సో ర్సింగ్ వ్యవస్థకు, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరే కంగా, మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న నిర్వహించే ఛలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయా లని ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ జనా ర్దన్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐఎఫ్ టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అవకాశం కల్పిస్తూ ఆ వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని ఆరోపించారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధా నాన్ని రద్దు చేయాలని, వారందరినీ క్రమబద్ధీకరించా




లన్నారు. హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిరాపార్కు వరకు కార్మిక ప్రదర్శ నకు కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, కామల్ల శ్రీను, వి నరసింహారావు, నర్సమ్మ, సామ నర్సిరెడ్డి, రామన ర్సయ్య, సురేష్ పాల్గొన్నారు.

# గణనాథునికి పటేల్ ప్రత్యేక పూజలు





**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** గణనాథుని ఆశీస్సు లతో సూర్యాపేట ప్రజలు సుఖసంతోషాలతో ఉండా లని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 43వ వార్డులో కౌన్సిలర్ నామా అరుణ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెలుగు వెంకన్న, మాజీ కౌన్సిలర్ తండు శ్రీనివాస్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని కృపతో ప్రజలంతా సంతోషంగా ఉండా లి

వినాయకుని కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 34వ వార్డులో కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ నాయ కులు రేణుబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు తదిత రులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సాగర్ రోడ్డు గల బాలుర గురుకుల పాఠశాల , కళాశాల విద్యార్థులకు మాద కద్రవ్యాల దుర్వినియోగం, డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థికి శక్తివంతమైన ఆయుధం చదువు అని తెలి యజేశారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో మంచి విద్యార్థిగా ఉండాలని ,పాజిటివ్ ఆలోచనలతో ముందుకు వెళ్లాలని సూచించారు. మాదకద్రవ్యాలపై విద్యార్థి దశలో జాగ్రత్తగా ఉండాలని కొంతమంది చెడు స్నేహితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృ ద్ధుల శాఖ అధికారి నాగిరెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ,కాని స్టేబుల్ మధుసూదన్ రెడ్డి,భీమనపల్లి శ్రీకాంత్, సునీల్, విజయలక్ష్మీ,లక్ష్మీ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు చేస్తున్న వ్యక్తి అరెస్టు

**ప్రజాపక్షం/ హాలియా:** జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం హాలియా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలిపారు. నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ నబీకి తన భార్యకు గొడవ జరగడంతో సంవత్సర కాలంగా భార్యాభర్తలు దూరంగా ఉంటున్నట్లు తెలి పారు. ఈ క్రమంలో సుతారి పని చేస్తూ వాటిపై వచ్చే డబ్బులతో జల్సాలకు అలవాటు పడిన అబ్దుల్నబీ అవి చాలక పోవడంతో దొంగతనాలు చేస్తూ ఆ డబ్బులతో జల్సాలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో జూలై నెలలో తన చిన్నమ్మ కొడుకు అయినా రియాజ్ తో కలిసి తన పెద్దమ్మ ఊరైన రుద్రారం గ్రామానికి వెళ్లినట్లు చెప్పారు. ఈ క్రమంలో జూలై 17 గ్రామంలో పీర్ల పండుగ జరుగు తుండగా తనకు వరుసకు మామ అయిన షేక్ ఉస్మాన్ ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో ఎవరూ లేకపోవ డంతో దొంగతనానికి ఇదే అదునైన సమయమని నభి రాత్రి 11 గంటల సమయంలో ఉస్మాని ఇంట్లోకి వెళ్లి బీరువా తలుపులు తీసి బీరువాలో ఉన్న 73 వేల నగదు, 12 తులాల బంగారం, 15 తులాల వెండి పట్టీలను దొంగిలించినట్లు చెప్పారు. అయితే దొంగ తనం జరిగిన విషయం ఎవరికీ అనుమానం రాకుండా మరుసటి రోజు ఉదయం పీర్ల పండుగలో అందరితోపాటు పాల్గొని అక్కడినుంచి హైదరాబాద్ వెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు నబీని రిమాండ్ చేసి కోర్టు హాజరు పరిచినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిపిఎస్ సిఐ జితేందర్ రెడ్డి, హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి,సిబ్బంది విష్ణువర్ధన్ గిరి, పుష్పగిరి వాహీద్ పాషా, ఇమ్రాన్, శ్రావణ్, శేఖర్ తదితరులు పాల్గొ న్నారు.



## వరద బాధితులకు విరాళం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్ట పోయిన బాధితులకు సహాయార్థంగా హౌస్ ఫర్ ప్రేయర్ ప్రార్థన బృందం సేకరించిన రూ.10వేల విరాళాన్ని సామాజిక వేత్త ధీరా వత్ హన్యానాయక్ గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద ర్‌రావుకు అందచేశారు. కార్యక్రమంలో విశ్వాస పరిచర్య చైర్మన్ రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

## బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు గురుకుల విద్యార్థులు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని అవంతీపు రంలో గల మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో చదువుతున్న కలకంటి శివ, పుట్ట రుత్విక్ విద్యార్థులు బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు



ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి.నవీన్‌కుమార్ తెలిపారు. ఈనెల 13న నిర్మల్‌లో జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొం టారని అన్నారు.

## రూ. 51,116 పలికిన లడ్డు

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని సాయి బృందావనం కాలనీలో నెలకొల్పిన వినాయకుని మండ పంలో బుధవారం రాత్రి వినాయక ఉత్సవ కమిటి లడ్డు వేలం పాట నిర్వ హించింది. ఈ వేలం



పాటలో కాలనీకి చెందిన పాలాది రమేష్ దంపతులు అత్యధికంగా రూ. 51,116 లకు పాట పాడి లడ్డును కైవసం చేసుకున్నారు. గంట పాటు కొనసాగిన వేలం పాటలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వినాయకుడి దగ్గర పెట్టిన పెన్నును పొద్దుటూరు శ్రీను రూ. 3416 పాట పాడి కైవసం చేసుకున్నారు.

**అలరించిన సరయు నృత్యం:** సాయి బృందావనం కాలనీలో వినా యక మండపం ముందు నిర్వాహకులు ఏర్పాటు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలలో కూచిపూడి నర్తకి పెద్ది సరయు చేసిన నృత్యం సభికులను అలరింపజేసింది. 'రారా స్వామి రారా' అన్న కీర్తనపై ఆమె శాస్త్రోక్తంగా, లయబద్ధంగా అభినయించిన తీరు వీక్షకులను ఆకట్టుకుంది. కాలనీ వాసులు అభినందనలు తెలియజేశారు.

## నైపుణ్యతతో అధిక జిపిఎస్

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురు వారం రోజున జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి ఆకస్మి కంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయు లచే సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలలో ఉన్న విద్యా సమస్యలపై చర్చలు జరిపారు. పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగ స్వామ్యులై పని చేయాలని సూచించారు. పదవతరగతి పిల్లలో నైపుణ్యతను పెంచి అధిక జిపిఎస్ వచ్చేలా కృషి చేయాలన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందేలా ఇంఛార్జ్ ప్రధానోపా ధ్యాయులు చూసుకోవాలని, నాణ్యమైన భోజనం అందించడం మీబాధ్యతని భిక్షపతి తెలియజేశారు. ఈ సమావేశంలో ఇంఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్‌రావు, రాంరెడ్డి, అబ్దుల్ షరీఫ్ తదితరులున్నారు.



# దాడికి యత్నించిన వ్యక్తికి రిమాండ్

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** ఈ నెల 1న మండలంలోని తొండ్లయి గ్రామానికి చెందిన చర్చి పాస్టర్ పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు నార్కట్ పల్లి ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని తొండ్లయి గ్రామానికి చెందిన చర్చి పాస్టర్ పోతల ఏసుదాసును ఈ నెల 1 తారీఖు రాత్రి నార్కట్‌పల్లి బస్టాండ్ వద్ద చిట్యాల వరకు లిఫ్ట్ ఇస్తానని అక్కెనపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి నాగరాజు తన కారులో ఎక్కించుకొని మార్గ మధ్యలో తాగిన మైకంలో నాగరాజు, చర్చి పాస్టర్ తో గొడవపడి దాడి చేసి గాయపరిచాడు. కాగా దాడి ఘటనపై నాగరాజు మీద చర్చి పాస్టరు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఇట్టి కేసులో పరారీలో ఉన్న నేరస్తుడైన మిడిదొడ్డి నాగరాజును గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు.

## సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ):** మండల పరిషత్ కార్యాలయంలో వనమాహోత్సవం కార్యక్రమం పైన, ఉపాధి హామీ పనుల పైన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రాములు నాయక్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క సంరక్షణ చర్యలు చేపట్టాలని కార్యదర్శులకి, ఫీల్డ్ అసిస్టెంట్‌లను కోరారు. గ్రామాలలో పారిశుధ్య పనులు రెగ్యులర్ గా చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీవో రమేష్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**ప్రజాపక్షం/గుర్రంపోడు:** మండల పరిధిలోని పిట్టలగూడెం గ్రామంలోని బిసి కాలనీలో భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని సన్నిధిలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భవాని యూత్ సభ్యులు బైరు బలరాం, బైరు మల్లేష్, బైరి యాదగిరి, బొల్లం రమేష్, రవి, చిరంజీవి, యాదయ్య, శంకర్, యాదయ్య, సత్యనారాయణ, నగేష్, నాగార్జున, రాజు, శివ, భాస్కర్, సాయిబాబా, పవన్, శివ, నాగరాజు, బసవయ్య పాల్గొన్నారు.

### భువనగిరిరూరల్‌లో..

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి గంజ్ భజరంగ్ వ్యాయామశాల గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని డిఆర్‌డిఓ విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి, రచమల్ల వినోద్ ప్రారంభించారు. అంతకుముందు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరింకల శివశంకర్, సరగడ కరుణ్, ముచ్చల సాయి కిరణ్, సరగడ అమర్, దినేష్, ప్రకాష్, చారి, శ్రీనివాస్, సీతారాం రెడ్డి, దత్తు యాదవ్, రాహుల్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సీతారాం ఏచూరికి సిపిఐ ఆధ్వర్యంలో నివాళులు



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపట్ల యాదగిరిగుట్ట సిపిఐ కార్యాలయంలో గురువారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ సీతారాం ఏచూరి చదువుతున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఉద్యమాలకు ఆకర్శితులై ఎస్ఎఫ్ఐలో చేరి విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా కమిటి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ పేరబోయిన పెంటయ్య, మండల కార్యవర్గ సభ్యులు రాజు, ఆరె పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వంతో నిత్యం పోరాటం చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్ష అభ్యర్థి అంకం పాండు అన్నారు. ఎల్లుండి జరగబోయే చేనేత కార్మిక సంఘం ఎన్నికలలో భాగంగా గురువారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నేత కార్మికుల ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే రెండు పర్యాయాలు ఎన్నికల బరిలో నిలిచి తృటిలో ఓడిపోయానని ఈసారి ఎలాగైనా తనని దీవించి కార్మిక సంఘం అధ్యక్షుడిగా గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ తరపున సంఘం అభివృద్ధికి నేత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను కార్మికులకు అందేటట్లు చేస్తానని హామీ ఇస్తూ వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు. అధ్యక్ష బరిలో ఐదుగురు అభ్యర్థులూ డైరెక్టర్ల బరిలో 23 అభ్యర్థులు ఉన్నారు. కార్మికుల ఓటర్లు దాదాపు 2500. ఈ ప్రచారంలో డైరెక్టర్ బరిలో ఉన్న భోగ నరసింహ, చిక్క బిక్షపతి, కలకుంట్ల రమేష్, అమృతం బాలరాజు, రుద్ర సూర్యప్రకాష్, మహిళా డైరెక్టర్ అభ్యర్థి బరిలో ఉన్న ఏర్వ నీలమ్మ, గుర్రం హేమలత పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సైబర్ మోసాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫోన్‌లలో బ్యాంకు వివరాలు, ఉచితాలు, బహుమతులను ఆశ చూపి ప్రాసెసింగ్ ఫీజు కట్టాలని చూపే ఆశలకు లొంగవద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటిపి, ఆధార్, పిన్ నెంబర్ వంటివి చెప్పవద్దని సూచించారు. ఇంట్లో వారికి , స్నేహితులకు ఆరోగ్యం బాగోలేదని డబ్బులు అత్యవసరమని చెప్పే వారిని నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాలో వాహనాలు, ఫర్నిచర్, ఆర్నమెంట్ లాంటి బహుమతి వచ్చిందని చెప్పేవాటిని నమ్మవద్దన్నారు. సైబర్ నేరగాళ్లు వినియోగదారులను నమ్మించి వారి బ్యాంకు అకౌంట్ నుండి డబ్బులు కాజేస్తారని చెప్పారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీకు సమాచారం అందించాలన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూర్ మండలంలోని ఇక్కుర్తిలో రేగుల జనార్ధన్ ఇటీవల మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్ సహకారంతో ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ 50 కిలోల బియ్యం స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చామకూర అమరేందర్ రెడ్డి, గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చొప్పరి మొగులయ్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు గోడ మహేష్, యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షులు అయిలి నరేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చామకూర రంజిత్ రెడ్డి, అయిలి సాయికుమార్, మంచి ఉపేందర్ యాదవ్, చామకూర అంజి రెడ్డి, దాసరి అంజయ్య, దాసరి వెంకటేష్, దాసరి నాగరాజు, అయిలి అనిల్, రేగుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పౌష్టిక ఆహారం అందించాలి

**ప్రజాపక్షం/భువనగిరి:** అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం భువనగిరిలో పోషణ్ మాహసోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పండ్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, సిపిడిఓ నాగలష్మి సుజాత, కౌన్సిలర్ బలరాం, విజయ్, కౌన్సిలర్ విజయ్ లక్ష్మి, కౌన్సిలర్ జనగాం కవిత, ఇట్టబోయిన సబిత, ఆర్పీలు, ఆయాలు, గార్భిణీస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



**ప్రజాపక్షం/భువనగిరి:** మున్సిపల్ పట్టణం గంజ్ సమీపంలోని గాంధీ పార్క్ నందు నూతన గాంధీ విగ్రహ ఏర్పాటు స్థలాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం పరిశీలించారు. ఇక్కడే నూతన మహాత్మా గాంధీ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సూచించారు. అలాగే పట్టణ శివారులో నిర్మిస్తున్న అంబేద్కర్ భవనమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్లపల్లి రవికుమార్, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం, ఎలిమినేటి క్రిష్ణారెడ్డి, పడిగేల ప్రదీప్ పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ వీరేశంకు సన్మానం



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి ః** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ పబ్లిక్ అండర్ కమిటీ సభ్యునిగా నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను నియమించడం పట్ల నియోజకవర్గ ప్రజలు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వీరేశంను ఆయన నివాసం వద్ద శాలువాతో ఘనంగా సత్కరించారు. సత్కారించిన వారిలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, అచ్చలు, ఐతరాజు యాదయ్య, వేముల నర్సింహా, మాజీ ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, నార్కట్ పల్లి పార్టీ పట్టణ అధ్యక్షులు భరత్, ఎస్. కే. సమ్మద్, ప్రజ్ఞాపూరం సత్యనారాయణ ఉన్నారు.

## మానవత ధృక్పదంతో ఆదుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** తుఫాన్ ప్రభావంతో ఖమ్మం వరద బాధితులను ప్రతి ఒక్కరు మానవత ధృక్పదంతో ఆదుకోవాలని 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. గురువారం వరద బాధితుల కోసం సేకరించిన నిత్యవసర వస్తువులు, దుస్తులు, అల్పాహారం సామాగ్రిని తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ప్రజలు 25 క్వింటాల బియ్యం, 15కేజీల పప్పు తో పాటు వంట సామాగ్రి, దుస్తులు, చిన్న పిల్లల కోసం అల్పాహారం సేకరించినట్లు తెలిపారు. కౌన్సిలర్ రాజేష్, డాక విజయ, అన్నపూర్ణ, వీరయ్య, బొడ్డు మణి, మాచర్ల వెంకటేష్, శ్రవణ్, సాయి, కిట్టు, శ్రీకాంత్, లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.